శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



# ఇంటి కోసం పోరాడిన మహిళకు న్యాయం

- మానవత్వంతో పరిమళించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త** అన్యాక్రాంతం అయిన తన ఇంటిని తిరిగి పొందేందుకు పోరాడిన మహిళకు న్యాయం చేస్తూ, మరోసారి మానవత్వాన్ని చాటి చెప్పారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పేరం విజయకుమారి గత కొన్ని నెలలుగా తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఆమె తల్లి-తండ్రులు తన తమ్ముడి పెళ్లి కోసం నక్క లెల్లయ్య వద్ద రూ.70,000 అప్పుగా తీసుకున్నారు. అయితే ఆ అప్పు తీర్చకముందే వారు మరణించారు. అనంతరం అదనంగా రూ.2,30,000 కలిపి మొత్తం రూ.3,00,000గా బలవంతంగా పత్రం రాయించుకున్నారు. నెలకు రూ.9,000 వడ్డీగా మూడు సంవత్సరాల పాటు ఆమె చెల్లించారు. కాలక్రమంలో వడ్డీతో కలిపి మొత్తం రూ.3 లక్షలు చెల్లించినప్పటికీ, ఇంకా రూ.50,000 ఇవ్వాలని చెప్పి ఇంటి పత్రాలు తిరిగి ఇవ్వకుండా ఆ ఇంటిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చిన విజయకుమారి తన పిల్లలతో కలిసి నాలుగు నెలల పాటు తీవ్ర ఇబ్బందులు పడుతూ, బంధువుల ఇళ్లలో తలదాచుకుంటూ జీవనం సాగించారు. చివరికి న్యాయం కోసం ఆమె జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలెక్టరేట్‌లో కలిసి అర్జీ సమర్పించారు. తన ఇంటిని తిరిగి ఇప్పించాలంటూ ఆమె చేసిన వేడుకోలు కలెక్టర్‌ను కదిలించాయి. విషయాన్ని పరిశీలించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల వెంటనే స్పందించి, బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘ కమిషనర్‌కు ఈ నెల 7వ తేదీన విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే విచారణ చేపట్టిన అధికారులు పరిస్థితిని పరిశీలించి, నక్క యానదయ్య ఆక్రమణలో ఉన్న ఇంటిని విడిపించి, అసలు యజమాని అయిన విజయకుమారికి అప్పగించారు. నాలుగు నెలలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడిన విజయకుమారి, తనకు తిరిగి ఇల్లు అందడంతో ఆనందం వ్యక్తం చేశారు. నాకు న్యాయం జరిగింది. నా పిల్లలతో మళ్లీ నా ఇంట్లో ఉండగలుగుతున్నాను. కలెక్టర్‌కి జీవితాంతం కృతజ్ఞురాలిని అంటూ ఆమె భావోద్వేగంగా స్పందించారు. ఈ ఘటన ద్వారా బాధితుల సమస్యలపై సత్వర స్పందనతో చర్యలు తీసుకుంటే ప్రజలకు న్యాయం త్వరగా అందుతుందని మరోసారి రుజువైంది. జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యల పట్ల సానుభూతితో వెంటనే స్పందిస్తున్నారని జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.




### అప్పుల పేరుతో అమానుష వేధింపులకు చెక్ - వడ్డీ వ్యాపారులకు కలెక్టర్ గట్టి హెచ్చరిక

అప్పుల వ్యాపారం పేరుతో ప్రజలను వేధించడం, అధిక వడ్డీలు వసూలు చేయడం, బలవంతంగా పత్రాలపై సంతకాలు తీసుకోవడం వంటి అమానుష చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్పష్టం చేశారు. అప్పు ఇచ్చిన పేరుతో పేద ప్రజలను మానసికంగా, శారీరకంగా వేధించడం, వారి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన గట్టిగా హెచ్చరించారు. అలాగే, ఇది ఒక్క వ్యక్తికి సంబంధించిన సమస్య మాత్రమే కాకుండా సమాజంలో చాలాచోట్ల కనిపిస్తున్న తీవ్రమైన సమస్య అని ఆయన తెలిపారు. అప్పుల పేరుతో ప్రజలను భయపెట్టి, అవమానపరచి, ఇళ్ల నుంచి వెళ్లగొట్టడం వంటి అమానుష చర్యలకు పాల్పడే వారందరికీ ఇది గట్టి హెచ్చరికగా భావించాలని పేర్కొన్నారు. ప్రజలను వేధిస్తూ అన్యాయంగా వ్యవహరించే వారిపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని, బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# రైతు ముఖంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
- కోవూరులో నియోజకవర్గంలో 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా.. సిద్ధంగా 20 లక్షల గోనె సంచులు
- కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణకు సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలత
- ధాన్య సేకరణలో ఏవైనా సమస్యలుంటే 1967 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి
- వాట్సాప్‌లో 7337359375 నెంబర్ కు హాయ్ మెసేజ్ చేస్తే చాలు... మీ కళ్లం వద్దకే ధాన్యం సేకరణ సిబ్బంది.
- ధాన్య సేకరణలో సహకరిస్తున్న అధికారులకు ధన్యవాదాలు.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, మార్చి 8, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఒకప్పుడు పంట పండితే సంతోషించాలో లేక అమ్ముకోవడానికి పడాల్సిన కష్టాలు తలుచుకుని బాధపడాలో తెలియని పరిస్థితి ఉండేదని చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యాకు ఆ వ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయని ఆకు వివరించారు. ఇప్పుడు రైతులు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదని 7337359375 నంబర్‌కు వాట్సాప్‌లో "Hi" అని మెసేజ్ పంపడం ద్వారా ధాన్య సేకరణ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. టెక్నికల్ సిబ్బంది నేరుగా కల్లాల వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలిస్తారని, మిల్లర్లు అనవసరపు అభ్యంతరాలతో రైతులను ఇబ్బంది పెట్టకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ ఏడాది గ్రేడ్ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389, సాధారణ రకానికి 2 వేల 369 గిట్టుబాటు ధరను ప్రభుత్వం ఖరారు చేసిందని, ఇది అన్నదాతకు పెద్ద ఊరట అని ఆమె కొనియాడారు.

రైకు కష్టానికి తగిన ఫలితం తక్షణమే అందాలన్నదే ప్రభుత్వ ప్రాధాన్యత అని అందుకే ధాన్యం సేకరించిన వెంటనే ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ (FTO) రశీదును అందిస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. గత రబీ సీజన్‌లో ధాన్యం డబ్బులతో పాటు హమాలీ కూలీలను కూడా 24 నుంచి 48 గంటల్లోపు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని ఈ పారదర్శకత గతంలో ఎన్నడూ లేదని ఆమె గుర్తు చేశారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు 1967 టోల్ ఫ్రీ నంబర్‌తో కంట్రోల్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టామని విత్తనం వేసే నాటి నుండి కోత కోసే వరకు రైతు అప్పు చేయకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాయితీపై ట్రాక్టర్లు, డ్రోన్లు వంటి ఆధునిక యంత్రాలను అందిస్తూ యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నామని, యూరియా స్మార్ట్ కార్డుల విధానం ద్వారా ప్రతి సన్నకారు రైతుకు ఎరువులు అందేలా చూశామని తెలిపారు.

❖ కోవూరు నియోజకవర్గంలో ఈసారి దాదాకు 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారని దీనికోసం ఇప్పటికే కలెక్టర్ మరియు సివిల్ సప్లై అధికారులతో చర్చించి 20 లక్షల గోనె సంచులను సిద్ధంగా ఉంచామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివరించారు. నియోజకవర్గ రైతాంగం సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణ పనుల గురించి ముఖ్యమంత్రిని కలవగా ఆయన నిధుల విడుదలపై సానుకూలంగా స్పందించారని హర్షం ఆమె వ్యక్తం చేశారు. రైతు ముఖంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తమది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వమని ఆచరణలో నిరూపిస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి అనిక, సొసైటీ ఛైర్మెన్ నాగిరెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయనులు ఇంతా మల్లారెడ్డి కోవూరు, వేగూరు సర్పంకు యానసిరి విజయమ్మ, అమరావతమ్మ, టిడిపి రైతు సంఘ అధ్యక్షులు తుంగా సుజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యనమదలలో రేపు మంత్రి ఆనం పర్యటన



**చేజర్ల మార్చి 8 ప్రభాతవార్త** చేజర్ల మండలం యనమదల గ్రామంలో మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్యటించనున్నారు. మీభూమి- మీహక్కు పట్టాదారు పాసు పుస్తకాల పంపీణిలో ఆయన పాల్గొంటారు. అనంతరం పంచాయితీలో 18 లక్షల రూపాయాలతో నిర్మించిన సిమెంట్ రోడ్డను ప్రారంభిస్తారు. అలాగే నూతనంగా నిర్మించిన ఆరుగోకులం షెడ్లకు, శంకుస్దాపన,ప్రారంబోత్సవాలు జరుపుతారు. దేవాదాయశాఖ నిధులు 5 లక్షల రూపాయాలతో నిర్మించనున్న గంగమ్మ తల్లి దేవస్దాన ప్రహరీ గోడ భూమి పూజలో పాల్గోననున్నారు. ఈకార్యక్రమంలో స్దానిక ప్రజాప్రతినిదులు,ఎన్‌డిఏ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిదింగా మంత్రి క్యాంపు కార్యలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట

- మహిళలు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- కస్తూర్భ కళాక్షేత్రంలో పండుగ వాతావరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- నా ప్రతి అడుగులోనూ మా అమ్మ ఉంది
- కలెక్టర్ హిమాన్షు శుక్ల..
- మహిళలందరి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడింది
- ఎమ్మెల్యే కోటంరెడ్డి..
- పురాణాల నుంచే మహిళల ఔన్నత్యం స్పష్టమైంది
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి






**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త** ఆదివారం నెల్లూరు నగరంలోని శ్రీ వేంకటేశ్వర కస్తూర్భ కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో పండుగవాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నగర మేయర్ దేవరకొండ సుజాత, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పలువురు ప్రముఖులు, జిల్లాస్థాయి అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా, మహిళల ఔన్యత్యాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నెల్లూరు సంగీత కళాశాల విద్యార్థి విశాల్ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. డిఆర్‌డిఎ, ఐసిడిఎస్, మెప్మా, ఫిషరీస్ శాఖలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలను అతిథులు స్వయంగా పరిశీలించి, మహిళల ప్రతిభాపాతవాలను అభినందించారు.

### మంత్రి నారాయణ మాట్లాడుతూ

మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుందని, కుటుంబం బలంగా ఉంటే సమాజం బలపడుతుందని, సమాజం బలపడితే దేశం మరింత శక్తివంతంగా మారుతుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు గౌరవం ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధించగలదన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇంట్లో ఉన్న పిల్లల సంఖ్యకు అనుగుణంగా తల్లికి వందనం" పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా వారి ప్రయాణ సౌలభ్యాన్ని పెంచామని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమంలో భాగంగా 30 వేల యూనిట్ల లక్ష్యాన్ని నిర్దేశించగా, ఇప్పటికే 31,144 ఎంఎస్‌ఎంఈ యూనిట్లు స్థాపించబడ్డాయని మంత్రి వెల్లడించారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళా పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

### నా ప్రతి అడుగులోనూ మా అమ్మ ఉంది: కలెక్టర్ హిమాన్షు శుక్ల

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ తన తల్లి గొప్పతనాన్ని సభకు వివరించారు. మా అమ్మ సహకారం, భరోసాతోనే నేను ఈరోజు జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదిగాను. నేను ఉదయం 4 గంటలకు నిద్ర లేవాలంటే మా అమ్మ 3.30 గంటలకు లేచేవారని, నా కంటే ముందుగా ఆమె నా పాఠాలు చదివేవారని, హోంవర్కు దగ్గరుండి చేయించేవారని, ఇలా నా ప్రతి అడుగులోనూ మా అమ్మ ఉంది అని సగర్వంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. ఒక అమ్మగా, చెల్లిగా, భార్యగా ఇలా స్త్రీ పోషిస్తున్న పాత్రలు సమాజంలో ఆమెను స్త్రీశక్తిగా నిలబెట్టాయన్నారు. జిల్లాలో ఎస్పీ దగ్గర నుంచి వ్యవసాయశాఖ జేడీ, డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు, పంచాయతీ అధికారి ఇలా 70 శాతం మంది జిల్లాస్థాయి అధికారులు మహిళలే ఉన్నారని, విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పురుషుని విజయం వెనుక స్త్రీ ఉండడం ఒకప్పటి మాట.. ఇక నుంచి ఆమె విజయాలను ప్రోత్సహిస్తూ మనమంతా మహిళల వెనుక అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని కలెక్టర్ అన్నారు.

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ

మహిళలందరి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. మహిళల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేసి మహిళల సంక్షేమాన్ని అగ్రతాంబూలం వేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు జవాబుదారీగా ఉంటూ మహిళలకు అన్నివిధాల తమ ప్రభుత్వం అండగా వుంటుందని ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ

యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియాః అనే సంస్కృత శ్లోకం చదివి వినిపించి మహిళలు ఔన్నత్యాన్ని వివరించారు. మహిళల గొప్పతనం, కీర్తి ప్రతిష్టల గురించి మన పురాణాలు, చరిత్రపుటల్లో ఆనాడే స్పష్టంగా లిఖించినట్లు గుర్తు చేశారు. స్త్రీమూర్తికి తనలో అర్థ భాగాన్ని ఇచ్చి అర్ధనారీశ్వరుడిగా అవతరించిన శివుని నుంచి తల్లి పేరును ఇంటిపేరుగా మార్చుకున్న గౌతమీపుత్ర శాతకర్ణి వరకు, శ్రీకృష్ణుని గెలిపించిన సత్యభామ, మహావీరుడు చత్రపతి శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియాబాయి, తండ్రి తగ్గ తనయ ఇందిరాగాంధీ ఇలా ఆనాటి నుంచి నేటి వరకు సమాజంలో స్త్రీమూర్తుల శక్తి ప్రతి సందర్భంలోనూ నిరూపించబడిందని మహిళల ఖ్యాతిని ఆమె ప్రస్తావించారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేస్తూ మహిళ ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్నట్లు ఆమె వివరించారు.

### ప్రతి మహిళ అవకాశాలను అందిపుచ్చుకోవాలి:

మేయర్ నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత మాట్లాడుతూ మహిళలందరూ ఓర్పు, సహనంతో విజయాలను అందిపుచ్చుకోవాలన్నారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. తొలుత డిఆర్‌డిఎ, మెప్మా శాఖల ఆర్థిక సహకారంతో పలువురు మహిళలు తమ జీవితాల్లో సాధించిన ప్రగతి, తమ కుటుంబాల అభివృద్ధి, తాము స్థాపించిన వ్యాపారాల్లో సాధించిన విజయాలను మహిళల్లో స్ఫూర్తినింపేలా వివరించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి రూ.1,370 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సత్కరించి మెమెంటోలు అందజేశారు. తొలుత మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో నిర్వహించిన ర్యాలీలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజ కుమారి, లీలారాణి, హేనాసుజన్, జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, జిల్లా మత్స్యశాఖ ఏడి చాన్‌బాషా, సెట్నల్ సిఇవో నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ





- ఆస్థిలో హక్కు కల్పించి అన్న ఎన్టీఆర్ మహిళాభ్యున్నతికి శ్రీకారం చుట్టారు
- మహిళా దినోత్సవం అంటే మహిళల్లో వున్న అపారమైన శక్తిని గుర్తించి అభినందించే శుభదినం
- మహిళలు ఉత్తమ సమాజ నిర్మాతలు
- స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ
- సమానత్వం అంటే హక్కు మాత్రమే కాదు, మనం ఎవరి కంటే తక్కువ కాదు అని నిరూపించుకునే అవకాశం
- ఒక స్త్రీని గౌరవించడం అంటే మొత్తం సమాజాన్ని గౌరవించడంతో సమానం
- కూటమి ప్రభుత్వ పాలనలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కొడవలూరు, మార్చి 8, ప్రభాతవార్త :** మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా.. తమ కాళ్ల మీద తాము నిలబడినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత లభిస్తుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు.కొడవలూరు మండలం రాజుపాళెం గ్రామంలోని ఎ.ఎం.సి. మైదానంలో నిర్వహించిన మహిళా వేడుకలలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలానికి 20 మంది చొప్పున నియోజకవర్గ పరిధిలోని బుచ్చి, కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట మండలాలకు చెందిన 100 మహిళలకు ఆమె కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.

అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభావంతులైన మహిళలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందచేశారు. మహిళా చైతన్యాన్ని చాటి చెప్పేలా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః అన్న ఆర్యోక్తితో తమ ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని భారతీయ సంస్కృతిలో మహిళలకు యిచ్చే అత్యున్నత స్థానం మరియు మహిళకు ఇవ్వాల్సిన గౌరవ మర్యాదలను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

ఆత్మస్థైర్యమే ఇంధనంగా మహిళలు ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. మహిళలు అంటే ఆదిపరాశక్తి ప్రతి రూపాయలని జీవితమన్నాక ఒడిదుడుకులు సహజమేనని ఓటమిని సైతం ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. మహిళలు పురుషుల్లో ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అన్న తారతమ్యాలు వీడి కుటుంబ సభ్యులతో అన్యోన్యంగా ఉండాలని కోరారు. పెద్దలను గౌరవించడం, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది మహిళలు ఉత్తమ సమాజ నిర్మాతలు కావాలని ఆమె ఆకాంక్షి ంచారు. అడ్డంకులు ఎదురవుతాయని భయపడి వెనకడుగు ముందుకు సాగితే అదే విజయానికి తొలి మెట్లు అవుతుందన్నారు. స్త్రీని గౌరవించడం అంటే మొత్తం సమాజాన్ని గౌరవించడంతో సమానమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.

అనంతరం ఆమె కూటమి ప్రభుత్వ మహిళా అనుకూల విధానాలు వివరిస్తూ ఆడబిడ్డపై చెయ్యేస్తే అదే ఆఖరి రోజు అవుతుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చికలే కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి వుంది అని చెప్పేందుకు నిదర్శనం అన్నారు. దేశంలో మొట్ట మొదటి సారి అన్న నందమూరి తారక రామారావు గారు మహిళలకు ఆస్తి హక్కు కల్పించి మహిళల ఆత్మగౌరవాన్ని పెంచారని ఈ సందర్భంగా ఆమె స్వర్గీయ ఎన్టీఆర్‌ని గుర్తు చేసుకున్నారు. స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీదేనన్నారు. మహిళలను ఆర్థిక వ్యవస్థలో కీలటి భాగస్వాములుగా చూడాలనే దూరదృష్టి కలిగిన నాయకడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆమె కొనియాడారు.

### తల్లికి వందనం వంటి పథకాలు మహిళల ఆర్థిక స్వేచ్ఛకు పునాదుల్లాంటివని అభివర్ణించారు.

కూటమి ప్రభుత్వ పాలనలో డ్వాక్రా మహిళల రుణ పరిమితిని 2 లక్షటి నుంచి.5 లక్షలకు పెంచారని సమాజంలో అత్యంత వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలని వారికి రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారన్నారు. ఎన్నికల హామీ మేరకు ఉచితల బస్సు ప్రయాణం కల్పించడంతో ఇప్పటికే 45 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారటి మహికల వంటింటి భారాన్ని తగ్గించేందుకు 3 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందింటిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. గృహిణి నుండి వ్యవసాయ కూలీ వరకు విద్యార్థిని నుండి ఉద్యోగిని వరకు ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని కూటమి ప్రభుత్వ పాలన మహిళల పాలిట వరం లాంటిదని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కొడవలూరు తహసీల్దారుస్ఫూర్తి రెడ్డి, అగ్రికల్చర్ ఏడిఏ అనిత, ఇందుకూరుపేట ఏపీఎం షరితా రెడ్డి, గండవరం సర్పంచ్ ఉచ్చి రాజకుమారి, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు లక్ష్మి ్మ, ఏకశిరి వెంకటరమణమ్మ, షేక్ పర్వీన్,మరియు స్థానిక టిడిపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## జడ్పీలో అంబరానికి అంటేలా సంబరాలు

– ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో జడ్పిటిసి సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి సీఈవో శ్రీధర్ రెడ్డి దంపతులు, డిప్యూటీ జెడ్పి సీఈవో మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని. కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళల కృషిని గౌరవిస్తూ, వారికి సమాన హక్కులు మరియు అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించడానికి మనందరం కలిసి పనిచేద్దాం అన్నారు. మహిళల శక్తి, దేశ శక్తి, మహిళలు ముందుకు వస్తే సమాజం ముందుకు సాగుతుంది అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య ఆధ్వర్యంలో 6వ తేది మరియు 7వ తేదిలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోటీలలో గెలుపొందడం కంటే పోటీలలో పాల్గొనడం ముఖ్యం అన్నారు. ఇంతటి చక్కటి వేడుకలను నిర్వహించిన సిఈఓశ్రీధర్ రెడ్డికి, డిప్యూటి సిఈఓ మోహన్ రావు మరియు నిర్వాహకులకు మా అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇక ముందు కూడా జిల్లా ప్రజా పరిషత్‌లో ప్రతి సంవత్సరం ఈ వేడుకలు జరగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు జిల్లా ప్రజా పరిషత్ సీఈవో, డిప్యూటీ సీఈఓ, గూడూరు డిఎల్‌డిఓ, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజా పరిషత్ యాజమానం పరిధిలో అందరూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైభవంగా ఘటంకుండ గ్రామోత్సవం



**చిల్లకూరు, మార్చి 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి జాతర సంబంధించి కనుపూరు గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి ఈదురవారిపాలెం, కొమరవారిపాలెం, పోసినవారిపాలెం, రావులవారిపాలెం, అద్దేపల్లి, గ్రామాల్లో గ్రామ దేవత ముత్యాలమ్మ జాతరకి రావాలని ఘటం కుండ ద్వారా ఆహ్వానం పంపడం జరుగుతుందన్నారు. ముందుగా పూజారి చాకిరి రమణయ్య ఇంటి వద్ద ఆదివారం రాత్రి తాత్కాలికంగా తాటాకులు గుడిసె ఏర్పాటు చేసి కొత్త కుండకు యాప చీర, పసుపు కుంకుమ తో అలంకరించి ఐదు కుటుంబాలలో వండిన సద్ది అన్నం, అంబలి కుండలో పోసి పూజలు నిర్వహించారు. అనంతరం సోమవారం ఉదయం పూజారులు బేరి శెట్లు తప్పెట్లు పంబజోళ్ళు కొమ్మువారు సందడి చేస్తూ పైన తెలిపిన గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్ళింది. తర్వాత వారు పూజలు నిర్వహిస్తున్నారు. అంటే దీని అర్థం ప్రతి ఒక్కరు జాతరకు రావాలని అమ్మవారు ఆహ్వానం పంపడం జరిగిందన్న మాట అన్ని గ్రామాల్లో తిరిగి మంగళవారం రాత్రి కనుపూరు గంగమెట్ట వద్దకు చేరుకుంటుంది ఘటం అప్పటి నుండి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమాలను ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి, కమిటీ సభ్యులు ఒబ్బాయి ఉమామహేశ్వరితో పాటు నాయకులు ఒబ్బాయి శివకుమార్, పూజారి రమణయ్య, ఈవో కే. నవీన్ కుమార్ దగ్గరుండి ఏర్పాట్లు చేసారు.

## పౌరుల కోసమే ఫిర్యాదుల వేదిక



**కొడవలూరు, మార్చి8 ప్రభాతవార్త:** సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల ప్రజావేదిక పరిష్కార కార్యక్రమం జరుగును మండల ప్రజలు స్వచ్ఛందంగా సమస్యలను తెలుపుకోవచ్చని తహశీల్దారు కె. స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పౌరుల ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో వివిధ శాఖ, గ్రామ రెవెన్యూ అధికారులు హాజరవుతారు. ప్రజలు వారి సమస్యలపై విన్నతులు అందజేసి పరిష్కారం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## ఎంటీ డ్రైవర్ మోహన్, కానిస్టేబుల్ రమణలకు ప్రశంసా పత్రం అందజేత



**దగదర్తి, మార్చి 8, ప్రభాతవార్త :** దగదర్తి పీఎస్ నందు ఎంటీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న గద్దె మోహన్, కానిస్టేబుల్ టి. రమణ మహమ్మద్ రఫీ ఇరువురు క్రిమినల్స్ పట్టుకున్నందుకు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినందుకు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ క్రైమ్ బ్రాంచ్ మీటింగ్‌లో ఈ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

## ఒకవైపే ఆక్రమణల తొలగింపు





– రాజకీయ జోక్యంతో ఆగిన మరోవైపు తొలగింపులు

**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :** కోవూరులోని సాలుచింతల సెంటర్ సమీపంలో సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డుకిరువైపులా గత ప్రభుత్వంలోనే 86 మందికి ఇళ్ల పట్టాలను సమీపంలో ఉన్న లక్ష్మీనారాయణపురం ప్రాంతంలో ఉన్న విలువైన భూముల్లో అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. అయితే గత నాలుగు సంవత్సరాలుగా రోడ్డుకిపువైపులా ఆక్రమించుకున్న ఆక్రమణదారులు ఆ ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడే తిష్ట వేశారు. ఇటీవల పలుమార్లు ఈ రహదారిలో తేలికపాటి ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సబ్‌స్టేషన్ ప్రాంతంలో 3 కోట్లతో కోవూరు డివిజన్ విద్యుత్ శాఖ నూతన కార్యాలయానికి ఇటీవల విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు శంకుస్థాపన కూడా చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈ భవనానికి ముందుకు రోడ్డుకిఇరువైపులా ఆక్రమణలు ఉన్నాయి. కేవలం రోడ్డుకు కుడివైపున ఉన్న ఆక్రమణలు మాత్రమే తొలగించారు తప్ప ఎడమవైపు ఆక్రమణలు మాత్రం రాజకీయ జోక్యంతో ఆగినట్లు ఈ ప్రాంతంలో గుసగుసలు వినబడుతున్నాయి. ఒకవైపే ఆక్రమణలు తొలగించి మరోవైపు ఎందుకు తొలగించలేదో సంబంధిత అధికారులే సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి. ప్రస్తుతం కోవూరు ప్రధాన రహదారి వెడల్పు చేస్తారనే సమాధానం వస్తున్న నేపథ్యంలో దీనికి తోడు సాలుచింతల సెంటర్‌లో ఉన్న రెండు కల్వర్టులు, లక్ష్మీనారాయణపురంలో ఉన్న బ్రిడ్జిని నూతన నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో రోడ్డుకు ఎడమవైపున ఉన్న ఆక్రమణలు కూడా తొలగిస్తే రహదారి పూర్తిగా వెడల్పు అయి ప్రమాదాలు జరగకుండా ప్రయాణించే అవకాశం ఉంది. ఈ దిశగా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

## వైఎస్ఆర్ టిపి కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** కావలిలోని వైఎస్ఆర్ టిపి ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైఎస్ఆర్ టిపి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్‌జాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అడివి రాజు పాలెం లోని ఎంపియుపి స్కూల్‌లో పనిచేస్తున్న ప్రధాన ఉపాధ్యాయిని మాధవ కుమారి, అల్లూరు మండలం రామక్రిష్ణ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుని లావణ్యారెడినడ, కావలి మున్సిపాలిటి ఎంపిఎల్ హెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న డ్రాయింగ్ టీచర్ కవిత, ఎంఆర్‌సిలో పనిచేస్తున్న ఎంఎస్ కోఆర్డినేటర్ డి.మంజుభార్గవి, రుద్రకోట క్లస్టర్‌లో పనిచేస్తున్న సిఆర్ఎంటి శ్రీలతలను శాలువాలత సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్ జాన్ మాట్లాడుతూ నేటి రోజులలో మహిళలు పురుషుల కన్న మిన్నగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, దేవరాజు, జిల్లా నాయకులు భాస్కర్, నారాయణ, నరసింహమూర్తి, ఉమామహేశ్వరరావు, జిలానిబాషా, రామక్రిష్ణ, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతకు తమ వంతు సహకారం



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళల సాధికారతకు తమ వంతు సహాయ సహకారాలు అందేయడం జరుగుతుందని రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఆకుల రమణయ్య తెలిపారు. తమ సంఘం తరపున మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పించామని, రాష్ట్రంలోనే మొదటగా తమ సంఘానికి ఒక మహిళను కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిం దన్నారు. స్థానిక పెన్షనర్ల భవనంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సంఘం అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఉమాశర్మ వందేమాతరం గీతం అలపించారు. అధ్యక్షులు మాట్లాడుతూ మహిళలు క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని రెడ్‌క్రాస్‌నందు క్యాన్సర్ భవన నిర్మాణానికి తమ వంతు తరపున లక్ష రుపాయలు విరాళం ప్రకటించామన్నారు. ఆరోగ్య నిలయం డాకటర్ సిస్టర్ జేమ్స్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల మహిళలు శ్రద్ధ చూపాలన్నారు. సామాజిక కార్యకర్త పద్మావతి శ్రీదేవి మాట్లాడుతూ భర్తలసహకారంతో స్త్రీలు మరింత ముందుకు పోగలుగుతున్నారని సమాజ సేవకు మహిళలు బద్దులు కావాలని అన్నారు. అడ్వకేట్ జొన్నలగడ్డ శ్రీదేవి మహిళలకు గల చట్టాలు, హక్కులు గురించి వివరించారు. గ్రీన్ హ్యాండ్స్ వ్యవస్థాపకురాలు వేమూరి గాయత్రి మాట్లాడుతూ పరాయవరణ పరిరక్షణకు విస్తృతంగా మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య నిలయం డాక్టర్ సిస్టర్ జేమ్స్ జొన్నలగడ్డ శ్రీదేవి, పద్మావతి శ్రీదేవి, వేమూరి గాయత్రిల సేవలకు సత్కరించడం జరిగింది.

## నెల్లూరులో నేడు మహిళా జన్ సున్వాయి

– మహిళా సమస్యల పరిష్కారమే అజెండా – రాయపాటి శైలజ



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలోని మహిళల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో నేడు మార్చి 9న మహిళా జన సున్వాయి పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు మహిళా కమిషన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని జడ్పి మీటింగ్ హాల్‌లో సోమవారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి వారి సమస్యలను మహిళా కమిషన్ కు విన్నవించి పరిష్కరించుకోవాలని ఈ ప్రకటనలో తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారమే అజెండాగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 5, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరు గ్రామంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య సతీమణి పముజుల వనజాక్షమ్మను వారి ఇంటి వద్ద మహిళా చేనేత కార్మికులు, సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పముజుల దశరథ రామయ్య, ఆయన సతీమణి వనజాక్షమ్మ చేనేత కార్మిక సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. పముజుల విజయ, బట్ట లక్ష్మీ, బట్ట పావని, పముజుల అంజని, ముప్వల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మద్దాలి ట్రస్టుచే ఆర్థిక సహాయం



**కోట, మార్చి8 ప్రభాతవార్త :** కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తన సేవా గుణాన్ని చాటుకుంటోంది. కోటలో ముస్లిం వీధికి చెందిన షెక్.ముక్తియార్ ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ట్రస్ట్ ప్రతి నిధులు ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రూ5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మెన్ ఎం.సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పేద ప్రజలకు అండగా తమ ట్రస్ట్ పని చేస్తుందన్నారు. పంచాయతీ పరిధిలో ఏవరైన పేద కుటుంబాల్లోని వారు మరణిస్తే ఆపేద కుటుంబానికి తక్షణమే సహాయం కింది రూ 5 వేలు రూపాయాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిదులు తీగల సురేష్‌బాబు, తూపిలలి రాధకృష్ణారెడ్డి, మర్రిఅనిల్, బంగారు కృష్ణయ్య, రఫీ, తదితరలు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన లైబ్రేరియన్ రాజేశ్వరి



**కొడవలూరు, మార్చి 8 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా మహిళా ఉద్యోగులకు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కొడవలూరు లైబ్రేరియన్ కె.రాజేశ్వరి పాల్గొని తమ సత్తా చాటింది. జరిగిన పోటీలు జావెలిన్ త్రో, స్కిప్పింగ్, రింగ్ బాల్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్ లో రాజేశ్వరి మొదటి స్థానంలో నిలిచింది. నిర్వాహకుల చేతుల మీదగా ప్రథమ బహుమతులు అందుకున్నారు. తోటి ఉద్యోగులు రాజేశ్వరిని అభినందించారు.

## భూముల సేకరణకు దామవరం గ్రామంలో గ్రామసభ



**దగదర్తి, మార్చి 8, ప్రభాతవార్త :** దగదర్తి మండల పరిధిలోని దామవరం గ్రామంలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సేకరిస్తున్న భూములు విషయంకై ఆదివారం సెలవు దినమైన కావలి ఆర్డీవో రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. విమానాశ్రయం పనులు త్వరలో ప్రారంభించాలని, కాబట్టి భూముల సేకరణ విషయం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదివారం గ్రామ సభ నిర్వహించినట్లు ఆర్డీవో చెప్పారు. రైతుల దగ్గర ఉన్న పత్రాలను పరిశీలించారు. అనుభవదారులు హక్కుదారులు పత్రాలను పరిశీలించి చూసి నిజమైన హక్కుదారులను నిర్ధారించి వారికి న్యాయం చేయకూరేలా చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లాజరత్, ఆర్ఐ ప్రియాంక, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత రైతులు ఉన్నారు.

## ముగిసిన వాల్మీకి రామాయణ పారాయణం



**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో శ్రీ రామతీర్థ స్వామి వారి 97వ జయంతిని పురస్కరించుకుని పది రోజుల పాటు నిర్వహించిన శ్రీ మద్ వాల్మీకి రామాయణ పారాయణం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి మాట్లాడుతూ వాల్మీకి రచించిన ఈ రామాయణంలో ప్రస్తుత సమాజంలో ఉపయోగపడే ఎన్నో అంశాలు ఉన్నాయన్నారు. రామాయణం కేవలం కథ కాదని, జీవితంలో మానవుడు ఏ విధంగా పయనించాలో ఏ విధంగా జీవించాలో తెలిపే ఒక మార్గదర్శి అని ఈ సందర్భంగా ఆయన భక్తులకు తెలిపారు. ముఖ్యంగా రామాయణ మహా కావ్యంలో సీతారాముడు, లక్ష్మణుడు, హనుమంతుడు రావణుడు వంటి పాత్రల్లో ఆదర్శ మానవుడుగా శ్రీరామ చంద్రుడు ఏ విధంగా జీవించాలో చూపే ఒక మహత్తర కావ్యం అని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థ స్వామీజీ , ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావులు పలు విషయాలు వివరించారు. అనంతరం పెద్ద ఎత్తున ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇకనైనా మారితే మీ జీవితాలు సుఖమయం



**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమా నితులుగా రికార్డులకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సన్మార్గంలో పయనించాలని కోవూరు ఎస్సై ముత్యాలరావు అన్నారు. కోవూరులోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీమేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధంగా రికార్డులకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సభ్య సమాజంలో కలిసిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## కుమ్మర యువసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బెజవాడ అభిసాగర్ నియామకం



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** కుమ్మర యువసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా న్యాయవాది బెజవాడ ఆభీస్ సాగర్ ప్రజాపతిని నియమించడం జరిగింది. పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ నందు ఆదివారం ఏపి కుమ్మర యువసేన ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఏపి కుమ్మర యువసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ యువ న్యాయవాది బెజవాడ అభిసాగర్ ప్రజాపతికి నియామక పత్రంను అంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యఉలు పెళ్లూరు సుమన్ ప్రజాపతి అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ ప్రజాపతి మాట్లాడారు రాష్ట్రంల కుమ్మరలకు ఏ సమస్య వచ్చిన కుమ్మర యువసేన అండగా ఉంటుందని అలాగే కుమ్మర యువసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బెజవాడ అభిసాగర్ ప్రజాపతి కావలి నియోకవర్గంలో కుమ్మర్లకు అండగా నిలబడి కుమ్మర యువసేన నియమాలికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. బెజవాడ అభిసాగర్ ప్రజాపతి మాట్లాడుతూ నామీద నమ్మకంతో పన్ను ఏపి కుమ్మర యువసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సుమన్ ప్రజాపతికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మర యువసేన ముఖ్య నాయకులు ఊరిటి గోవిందు ప్రజాపతి, రఘురామయ్య ప్రజాపతి, మురళీక్రిష్ణ ప్రజాపతి, జె.మస్తానయ్య ప్రజాపతి, రుషికేవప్రజాపతి, మండల అధ్యక్షులు రవిప్రజాపతి, రఘుపతి ప్రజాపతి, దిలీఫ్ ప్రజాపతి యు.శ్రీనివాసులు ప్రజాపతి, శ్రీనివాసులు ప్రజాపతి సుమంత్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు వైఎస్ఆర్‌సిపి ప్రత్యేక శ్రద్ధం



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళలకు సాధికారత కల్పించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ మహిస్తోందని కావలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నందనవనం సీతాలక్ష్మి వెంగల్‌శెట్టి కళ్యాణి తదితర మహిళా కార్యకర్తలు తెలిపారు. నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడుల సహకారంతో నియోజకవర్గ వైకాపా మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి మహిళా కార్యకర్తలు అందరూ కలసి కేకేకట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కార్యకర్తలు మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో వారి పురోగతికి వైకాపా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మహిళా విభాగం నాయకురాళ్ళు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్జీవో హోంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక ఎన్జీవో హోం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, రూరల్ ఇంచార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరై మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. మెడికల్ డిఎంహెచ్ఓ కే సుజాత హాజరైయ్యారు. గెలుపొందిన విజేతలకు మెడికల్ డిఎంహెచ్ఓ చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా చైర్పర్సన్ ఎల్ నవోదయ, కన్వీనర్ జి లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే స్వర్ణలత, జిల్లా అధ్యక్షులు బండారుపల్లి వెంకట ేశ్వర్లు, కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, మహిళ నాయకులు ఈ కరుణమ్మ, పి రమ్య, నగర అధ్యక్షులు చిలక రామకృష్ణారెడ్డి, కార్యదర్శి ఏవి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో నర్సింగ్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

– నర్సింగ్ సిబ్బంది ఆరోగ్య రంగానికి వెన్నెముక వంటి వారు

– కరోనా వంటి కష్టకాలంలో ప్రాణాలకు తెగించి నర్సింగ్ సిబ్బంది చేసిన సేవలు అభినందనీయం

– ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, మార్చి 8, ప్రభాతవార్త –వైద్యం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో నిర్వహించిన వేడుకల్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం కుటుంబ బాధ్యతలు మోసే మహిళలకు ప్రతి రోజు ప్రపంచానికి మహిళా శక్తిని చాటిచెప్పే రోజేనన్నారు. ఆరోగ్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అపూర్వమైనవని ఆమె కొనియాడారు. ఆసుపత్రికి వచ్చే రోగి బాధను మొదటగా అర్థం చేసుకుని ధైర్యం చెప్పే నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య రంగానికి వెన్నెముక వంటి వారని ఎమ్మెల్యే ప్రశాంతి అభివర్ణించారు. విధి నిర్వహణలో తల్లికున్న ఓర్పును, సోదరికున్న ఆత్మీయతను ప్రదర్శిస్తూ సొంత మనుషులే రావడానికి భయపడిన కరోనా వంటి కష్టకాలంలో కూడా ప్రాణాలకు తెగించి సేవలు అందించిన వీరి సహనం అభినందనీయమన్నారు. వ్యక్తిగత ఇబ్బందులను పక్కన పెట్టి చిరునవ్వుతో రోగులను పలకరించే వీరి త్యాగం వెలకట్టలేనిదని ప్రశంసించారు. కుటుంబ వ్యవస్థలో భార్యాభర్తలు బాధ్యతలను సమానంగా పంచుకుని పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే నిజమైన సమానత్వమని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలను గుర్తించి వారికి న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అంకితభావంతో పని చేసే నర్సింగ్ సిబ్బంది మధ్య ఈ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**వింజమూరు, మార్చి 8, ప్రభాతవార్త :** వింజమూరులోని శాఖ గ్రంధాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ నల్గొండ సృజన హాజరయ్యారు. తొలుత భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని చదువుతూనే మహిళలు అన్ని రంగాలలో రాణించగలరని పేర్కొన్నారు. మహిళ సాధికారతకు గ్రంధాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు అందుకున్న తహశీల్దార్ స్ఫూర్తి



**కొడవలూరు, మార్చి8 ప్రభాతవార్త:** మండలం నార్త్ రాజుపాలెం ఏఎంసి గోడౌన్ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విచ్చేశారు. ఎమ్మెల్యే మహిళల పట్ల కొన్ని ముఖ్యాంశాలు మాట్లాడారు. మహిళ దినోత్సవం సందర్భంగా కొడవలూరు తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఉత్తమ మహిళ అవార్డును అందజేసి సాలువతో సత్కరించి అభినందించారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ప్రసన్న



**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు రమేష్‌బాబు–శైలజ కుమార్తె లక్ష్మీప్రయాంక, సతీష్‌కు మార్‌ల కళ్యాణం ఆదివారం రుక్మిణి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వేడుకలకు మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండల వైసీపీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కవరగిరి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో సహకార సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రంలో ఏర్పాటు చేసిన తేమ శాతం మిషన్‌ను పరిశీలించి వ్యవసాయాధికారులతో ఈ ధాన్యం కొనుగోలు సంబంధించిన విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్మకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, సీఈవో కొండూరు గోవర్ధన్‌రెడ్డి, డీఎల్‌సీవో, సహాయవ్యవసాయసంచాలకులుఅనిత, మండలవ్యవసాయాధికారిణి రజని, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, డీపీ జిల్లా కార్యదర్శి వెంకటరమణమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు సాయిజ యంత్‌రెడి పార్టీ సీనియర్ నాయకులు అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు తాడిపర్తి విజయారెడ్డి, సీహెచ్ పెంచలయ్య, సాయిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, బాలరవి, ప్రభాకర్‌రెడ్డి, సుజేష్‌రెడ్డి తెలుగు యువత అధ్యక్షుడు సాయిజ యంత్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్ విజయ, సర్పంచ్ వేణుగోపా ల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, ఆదాల శివారెడ్డి,, మల్లికార్జున్‌రెడ్డి, ,కోవూరు నీటిసంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజుసుధాకర్, శ్రీకాంత్‌రెడ, విన్నకోట రాధాకృష్ణ, రమేష్ యాదవ్, నాటకరాణి వెంకట్, శ్రీనివాసులు, దాసరిమురళి, చింతలపూడి పెంచలయ్య, మైనార్టీ నేతలుజమీల్, జహంగీర్, ఫిరోజ్, మసూద్, సాధిక్, కూటమి నాయకులు, పోలిశెట్టి వెంకట సుబ్బారావు, రైతులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల నందు మహిళా దినోత్సవ వేడుకలు



**బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్యశాల నందు ఆదివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుచ్చి రెడ్డిపాళెం వాసవీ క్లబ్ వారి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా వైద్యురాలు మహిళా నర్సులకు శానిటేషన్ విభాగంలోని మహిళలకు శాలువాలతో సన్మానం చేసి స్వీట్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో జోన్ చైర్మన్ రవికుమార్, ప్రెసిడెంట్ కనిగెల్పుల విశ్వనాద్, సెక్రటరీ కాకుమాను రవితేజ, ట్రెజ రర్ చిన్న వెంకట సుబ్బారావు, ప్రెసిడెంట్ కాబోలు తరుణ్, మాజీ ప్రెసిడెంట్ కారంశెట్టి ప్రసాద్, గాదంశెట్టి శ్రీనివాస్ వాసవీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ కరస్పాండెంట్‌గా గౌసియా బేగం



**బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ కరస్పాం డెంట్‌గా గ్లోబల్ స్కూల్ కరస్పా ండెంట్ గౌసియా బేగం పురస్కా రం అందు కున్నారు. రాజుపాళె ంలోని జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతులు మీదుగా ఆమె పురస్కారం అందకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## మహిళా సంక్షేమానికే ప్రాధాన్యం : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**మనుబోలు 8 ప్రభాతవార్త :** కూటిమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి అన్నారు. మనుబోలులోని సిఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా పదివేల కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తుందని మహిళలకు ఉచిత బస్సును ప్రవేశపెట్టిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 8 మరియు 9 తరగతుల విద్యార్ధినిలకు సుమారు 1900 మందికి సైకిళ్ళు అందజేస్తామన్నారు. అలాగే సిఎస్ఆర్ నిధులతో చార్జింగ్ బ్యాటరీతో నడిడే 1900 ట్రై సైకిళ్ళు అందజేస్తున్నామన్నారు. పేదవాడికి అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగితే తనకు పోన్ చేయాలని సూచించారు.స్పెషల్ డ్రైవ్ ద్వారా నియోజకవర్గంలోని 3 వేల మంది గిరిజనులకు ఆదార్‌కార్డులను అందజేశామన్నారు. పొదుపు మహిళలకు పావలా వడ్డికి ఐదు లక్షల రూపాయాలు రుణం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండలాద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, ఏఎంసి డైరక్టర్ అద్యక్షులు మస్తాన్‌నాయుడు, వెడి చర్ల వెంకటరమణారెడ్డి, మదునాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్,పొన్నూరు అశోక్ ,రాఘరామనాయుడు,మురళీనాయుడు చల్లగిరి ప్రసాద్,ఎస్‌కె అమీర్‌బాషా, బండి కట్టు రవీంద్ర ,రాయపాటి కిరణ్‌కుమార్, చింతల వెంకటేశ్వర్లు, చల్లగిరి చిట్టిబాబు,ద్వామా పిడి గంగాభవానీ, తహసిల్దారు రమాదేవి, మనుబోలు గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు దుస్తులు పంపిణీ



**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త :** రంజాన్ సందర్భంగా తమ తల్లి పేరుతో గూడూరు పట్టణం నందు షాది మంజిల్ సమీపంలో నిరుపేద మహిళలకు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ సోదరులు ప్రతి సంవత్సరం వంద మంది మహిళలకు కాటన్ చీరలను పంపిణీ చేయడం ఆనవాయితీ. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన నెలఈ రంజాన్ నెల అని, క్రమశిక్షణ దాతృత్వం, ధార్మిక చింతన యొక్క కలయికే రంజాన్ అని ఈ పవిత్ర మాసంలో అందరూ కలిసి మెలిసి సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం చిల్లకూరు దర్గా వద్ద కూడా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హఫీజ్ అహ్మద్, షేక్ నూర్ అహ్మద్, షేక్ షానవాజ్, చాంద్ భాషా దర్గా ముజావర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మరకత మహాగణపతి శ్రీ చక్ర ప్రతిష్ట



**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని శ్రీ విజయ దుర్గ ఉపపీఠంలో అమ్మ వారికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి నూతన మరకత మహాగణపతి చంద్రమౌళీశ్వర స్వామి, సూర్యనారాయణ స్వామి, శ్రీ చక్ర విగ్రహ ప్రతిష్ట, హోమం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన నరసింహ స్వామి దేవస్థానం కమిటీ మాజీ అధ్యక్షులు తానంకి నానాజీ, దంపతులు, టివిఎల్ ప్రసాద్, లాయర్ చంద్రశేఖర్, కోట మహేష్, కిరణ్ కుమార్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**- గూడూరు రెండో పట్టణ సిఐ శ్రీనివాస్**



**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపడతామని రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ హెచ్చరి ంచారు. ఆదివారం గూడూరు పట్టణంలోని రెండో పట్ట ణ పోలీస్ కార్యాలయంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుసో తెలియకో నేరాలకు పాల్పడి రౌడీ షీటర్లుగా ఉన్నవారు సత్ప్రవర్తనతో ఉండాలని అటువంటి వారిపై రౌడీ షీట్లు తొలగించడం జరుగుతుందని తెలిపారు. అల్లర్లు, గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్**



**గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గూడూరు పట్ట ణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేపాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. మహిళలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. పొదుపు సంఘాలకు మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా దినోత్సవం పండుగ వాతావరణంలో జరుగుతుందని మహిళలంటే టిడిపి పార్టీకి ఎంతో గౌరవమని నందమూరి తారక రామారావు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని గుర్తు చేశారు. మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేశారని ఇటీవల ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మహిళా ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని నేడు సంతోషంగా పనిచేసుకుంటున్నారని పేర్కొన్నారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని మహిళలు ఇంకా ఎంత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మధుసూదన్, నాయకులు లీలావతి, మట్టం శ్రావణి, శ్రీదేవి, భారతి, కల్పన, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఆహ్వానించిన ముస్లిమ్ సోదరులు



**ముత్తుకూరు, మార్చి 8, ప్రభాతవార్త:** ముత్తుకూరులోని పెద్ద మసీదులో ఈ నెల 13వ తేదీ ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందుకు హాజరు కావాలని కోరుతూ ముస్లిమ్స్ మత పెద్దలు సర్వేపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి కోరారు. నెల్లూరు గాంధీ నగర్‌లో వున్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు నీలం మల్లిఖార్జున్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిమ్ మత పెద్దలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమెహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడే చోటే విజయం ఉంటుంది...కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** కష్టపడే చోటే విజయం ఉంటుందని తల్లిదండ్రుల ఆస్థితో కాకుండా స్వంత ప్రతిభ, కృషితో ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాల 26వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విశ్వోదయ విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ దొడ్ల రామచంద్రారెడ్డి సేవలను గుర్తు చేసుకొన్నారు. పేద పిల్లలకు, విద్యను అందించేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు. సంస్థ అభివృద్ధికి, కృషి చేసుతన్న దొడ్ల విజయకుమార్‌రెడ్డి, విద్యాదర్‌కుమార్‌రెడ్డిలను అభినందించారు. మూడవ తరం ముందుకువస్తున్న దొడ్ల లికిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి గెలిపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కళాశాల చైర్మెన్ దొడ్ల విద్యాదరకుమార్‌రెడ్డి, ఈడిదొడ్ల లిఖిత్‌రెడ్డి,ప్రిన్సిపాల్ అనీల్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్స్ వివి.సునీల్‌కుమార్, ఎన్.శ్రీనాథ్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ను పరామర్శించిన మంత్రి నారాయణ

**- అజీజ్ తల్లి అన్వర్ జాన్ మృతి పట్ల సంతాపం తెలిపిన మంత్రి**
**- పార్థివ దేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి**



**నెల్లూరు, మార్చి 8, ప్రభాతవార్త వైద్యం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాతృమూర్తి అన్వర్ జాని మృతి పట్ల రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ది శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం అన్వర్ జాన్ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ ఆదివారం నెల్లూరులోని అబ్దుల్ అజీజ్ నివాసానికి చేరుకున్నారు. అన్వర్ జాన్ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. అబ్దుల్ అజీజ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాతృమూర్తిని కోల్పోవడం అజీజ్, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. అన్వర్ జాన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పొంగూరు రమాదేవి



**నెల్లూరు, మార్చి 8, ప్రభాతవార్త –వైద్యం :** రాష్ట్ర మహిళలకు పొంగూరు రమాదేవి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొంగూరు రమాదేవి మాట్లాడుతూ ప్రేమ, కరుణ, సహనం, త్యాగం వంటి గొప్ప విలువలను తమలో మేళవించుకుని కుటుంబాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా ముందుకు నడిపించే అసాధారణ శక్తి మహిళలది. ఒక తల్లిగా జీవన విలువలను నేర్పుతూ, ఒక గురువుగా జ్ఞానాన్ని పంచుతూ, ఒక నాయకురాలిగా సమాజానికి దిశానిర్దేశం చేస్తూ ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతున్నారు. మహిళలు, తమకెదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, తమ సంకల్పంతో విజయ శిఖరాలను అధిరోహించే సామర్థ్యం మహిళల సొంతం. సంకల్పంతో ముందుకు సాగుతూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న మహిళకు వందనాలు. వారి కృషి, ప్రతిభ, నాయకత్వం మరింత వికసించి సమాజ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## పూర్తయిన అన్వర్ జాన్ అంత్యక్రియలు

**- ట్విట్టర్ ద్వారా సంతాపం ప్రకటించిన నారా లోకేష్**
**- అబ్దుల్ అజీజ్‌కు ఫోన్ చేసి పరామర్శించిన నారా లోకేష్ - నివాళులర్పించిన జిల్లా నేతలు**



**నెల్లూరు, మార్చి 8, ప్రభాతవార్త –వైద్యం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాతృ వియోగం చెందారు. ఆయన మాతృమూర్తి షేక్ అన్వర్ జాన్ తుది శ్వాస విడిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ ద్వారా సంతాపం ప్రకటించడంతో పాటు అబ్దుల్ అజీజ్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అబ్దుల్ అజీజ్ నివాసంలో ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి అనంతరం ఫతేఖాన్ పేటలోని కలాన్ మసీదులో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అబ్దుల్ అజీజ్ మాతృమూర్తి పార్థివ దేహానికి వివిధ పార్టీల నేతలు నివాళులర్పించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్, కార్పొరేషన్ చైర్మన్లు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్, వేములపాటి అజయ్ కుమార్, సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, మేయర్ దేవరకొండ సుజాత, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కొండ్రెడ్డి రంగారెడ్డి, పలువురు కార్పొరేటర్లు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## మహిళలు అన్ని రంగాలలో ఎదురులేని శక్తిగా ఎదగాలి



**వింజమూరు, మార్చి 8, ప్రభాతవార్త :** యావత్తు ప్రపంచంలో అన్ని రంగాలలో ఎదురులేని శక్తిగా ప్రతి మహిళ ఎదగాలని విశ్రాంత డీఎంఅండ్‌హెచ్‌ఓ కే.మాశిలామణి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మాశిలామణి చిన్న పిల్లల వైద్యశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ సృష్టికి మూలమని స్త్రీ లేనిదే సృష్టి లేదని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో విజయాలు సాధిస్తారని ఏదైనా పని చేయాలని నిర్ణయించుకుంటే దానిని పూర్తి చేసే వరకు పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా సామాజికంగా కుటుంబ పరంగా ఎదురులేని శక్తిగా ఎదగాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఉన్నత సాంకేతిక నైపుణ్యాలతో రాణించాలన్నారు. అందుకే ప్రభుత్వాలు కూడా మహిళలక అన్ని విధాల ప్రోత్సహిస్తూ మహిళా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం పేరుతో విద్యార్థులకు సాయం అందిస్తున్నారు. స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని అదే విధంగా భూములు ఇంటి నివేశ స్థలాలు కూడా మహిళల పేరున ఇస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, ప్రముఖ విద్యాసంస్థల డైరెక్టర్ గురిజాల గోపి మాట్లాడుతూ విద్యతోనే మహిళాభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరు చదువును నిర్లక్ష్యం చేయకుండా చదువులో రాణించాలన్నారు. జీవితంలో మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఉన్నతంగా ఎదగాలన్నారు. హాస్పిటల్ సీఈఓ సీహెచ్ హెప్సిబా మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే నవ సమాజం సౌభాగ్యంగా ఉంటుందని మహిళ ఆరోగ్యంపై ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన అది భవిష్యత్తుకు పెను సవాల్‌ను విసురుతుందన్నారు. మహిళలు సాధికారిత సాధించాలన్న తన కలలను నిజం చేసుకోవాలన్నా దానికి పునాదికి ఆరోగ్యమే మహాభాగ్యం అని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ మహిళగా కే.నిర్మల మాశిలామణి ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. ఆమెతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నరుసలకు మహిళా సిబ్బందికి ఘనంగా సన్మానించారు. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, ఎస్.మల్లిఖార్జున కీర్తన, కీర్తి, ప్రేమలీల, శాంతి శాలిని, తిరుమలేశు, జయరాజ్, మహేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి

**- ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి**



**కోట, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో నావల్ యూనిట్, ఎన్‌సిసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం లో మహిళల ప్రాధాన్యతను గుర్తించి గౌరవించేందుకు మహిళా దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందన్నారు. మహిళలు కుటుంబం, సమాజం అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు జీవితంలో ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం, ఆనందం అనే మూడు అంశాలు ఎంతో ముఖ్యమైనవన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. దేశ నిర్మాణానికి ప్రతి రంగంలో మహిళలు తమ అసాధారణ ప్రతిభను చూపుతున్నారని చెప్పారు.ఈ సందర్భంగా నావెల్, ఎన్‌సిసి అధికారి సబ్ లెఫ్టినెంట్ మల్లికార్జునరెడ్డి పలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఈ యువకుని ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి





**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో ఉన్న చౌదరి బ్రదర్స్ పెట్రోల్ బంక్‌లో శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని యువకుడు 1.25 లక్షలకు డీజిల్ పట్టించుకుని 26 వేలు ఫోన్‌పే చేసి మిగతా సొమ్ము వెనుక ఆటోలో మరో బ్యాగ్‌లో వస్తుందని బంక్ సిబ్బందిని నమ్మించి అక్కడి నుంచి ఉడాయించాడు. ఈ నేపథ్యంలో బంక్ నిర్వాహకులు కోవూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఈ గుర్తు తెలియని వ్యక్తి తాను ఈ పెట్రోల్ బంక్‌లో 65 రూపాయలకే లీటర్ డీజిల్ పట్టిస్తానని వరికోత మిషన్ యజమానులను నమ్మించి వారిని పెట్రోల్ బంక్‌కు తీసుకువచ్చాడు. వారి దగ్గర నుంచి డబ్బులు తన ఫోన్‌లో వేసుకుని కేవలం 26 వేలు మాత్రమే చెల్లించి మిగిలిన డబ్బులతో అక్కడి నుంచి చల్లగా జారుకున్నాడు. ఈ సందర్భంగా సీఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ యువకుని యొక్క ఆచూకీ ఎవరికైనా తెలిస్తే వెంటనే తమకు అందించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వరికోత మిషన్ యజమానులకు సీఐ సూచించారు.

## జువ్వలదిన్నె హార్బర్లో రూ.1.20 కోట్ల నూతన బోటు ప్రారంభం

**- మత్స్యకార మహిళ పోలమ్మకు అందజేత - మత్స్యకార సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం**
**- ఫిషింగ్ హార్బర్ తో యువతకు స్థానికంగానే ఉపాధి - సబ్సిడీ పై లభించే బోట్లను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి**





**బిట్రగుంట మార్చి 8 ప్రభాతవార్త :** బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లో మత్స్యకారుల అభివృద్ధికి మరో అడుగు ముందుకుపడింది. మత్స్యకార యోజన కింద రూ.1 కోటి 20 లక్షల విలువ గల నూతన ఫిషింగ్ బోటును మత్స్యకార మహిళ పోలమ్మకు కావలి ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా బోటును నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున పోలమ్మ తీసుకున్న ఈ ధైర్యవంతమైన నిర్ణయం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మత్స్యకార యోజన ద్వారా ప్రభుత్వం నుంచి రూ.48 లక్షల సబ్సిడీ లభించగా, మిగిలిన రూ.72 లక్షలను స్వంతంగా పెట్టుబడి పెట్టి, బ్యాంకు రుణం తీసుకొని పోలమ్మ ఈ బోటును కొనుగోలు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ బోటు ద్వారా సుమారు 15 నుండి 20 కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తగా పోలమ్మ చూపిన ధైర్యం ఇతర మత్స్యకారులకు స్ఫూర్తినివ్వాలని కోరారు. కావలి నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారులు కూడా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని బోట్లు కొనుగోలు చేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని ఆయన చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో స్థానిక యువత దూర ప్రాంతాలైన మంగళూరు, కోయంబత్తూరు, పాండిచేరి వంటి ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి పొందే అవకాశం ఏర్పడిందన్నారు.. కావలి ప్రాంతంలో సముద్ర జలాలు పరిశుభ్రంగా ఉండటం వల్ల చేపల ఉత్పత్తి ఎక్కువగా ఉందని, అందుకే చెన్నై, పాండిచేరి వంటి ప్రాంతాల నుంచి కూడా మత్స్యకారులు ఇక్కడికి వచ్చి చేపలు పట్టుతున్నారని ఆయన తెలిపారు. మత్స్య సంపదను కాపాడుకుంటూ చిన్న చేపలను తిరిగి సముద్రంలో వదిలి పెద్ద చేపలను మాత్రమే పట్టుకోవడం ద్వారా సముద్ర సంపదను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుతం జువ్వలదిన్నె ప్రాంతంలో నాలుగు బోట్లు మాత్రమే కొనుగోలు చేశారని, ఇంకా ఎక్కువ మంది ముందుకు వస్తే ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ హార్బర్ మత్స్యకారుల అభివృద్ధికి నాంది పలికే కేంద్రంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలమ్మ తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయానికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆమెకు వెన్నుదన్నుగా నిలిచిన కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ఆమె భర్తకు కూడా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జెడి శాంతి, స్థానిక నాయకులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్టీయూ



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** ఎస్‌టియు ఆధ్వర్యంలో పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం జిల్లా అధ్యక్షులు సుదర్శనం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళల గురించి ప్రసంగి ంచారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ శాంత కుమారి, జిమేరి, మంజుల, శ్రీదేవి, సంధ్యారాణి నరసింహులు, రాజ, మనోహర్, రాజ్‌కుమార్, సురేష్, రామారావు, సునీల్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ చేసిన జనవిజ్ఞాన వేధిక



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** కావలి రవి నర్సింగ్‌హోమ్‌లో ఆదివారం పట్టణ జనవిజ్ఞాన అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు, జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ జెజవాద రవికుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమాజాభివృద్దిలో మహిళల పాత్ర వెలకట్టలేరని వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యతగా గుర్తు చేశారు. తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1908లో న్యూయార్క్‌నగరంలో మహిళా కార్యకర్తలు మెరుగైన వేతనం కోసం, పనిగంటల తగ్గింపు కోసం ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు. అనంతరం 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించిందన్నారు. అప్పటి నుంచి మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితి అన్నారు. వివిధ రంగాల్ల ప్రతిభ కనపరబచిన మహిళలు కళ్యాణి, స్వర్ణలత, రజని, జములను శాలువ కపల్పి మోమెంటలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెవివి ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరామ్, పట్టణ జెవివి ఉపాధ్యక్షులు కె.హరినాథరెడ్డి, కార్యదర్శులు రాయపాటి దిలీఫ్‌కుమార్, గుణకల శివయ్య సన్మాన గ్రహీలైన మహిళలు పాల్గొన్నారు.

## హ్యాపి సేవా సంస్థ సేవలు అభినందనీయం



**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** హ్యాపీ సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఒకటవ పటటణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్ తెలిపారు. ఈ సేవాసంస్థ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్‌లోని విశ్రాంతి ఎస్ఐ జమాల్‌వల్లి నివాసం వద్ద ఆదివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఫిరోజ్ చేతుల మీదుగా చీరలు అదించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాత జమాల్‌వల్లి సత్యమని హమీదున్నీసా జ్ఞాపకార్థంగా పేదలకు చీరలు పంచడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదర్శ మహిళ చెవూరు విజయమ్మని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ ఎస్ఐ వెంకట్, హ్యాపి సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాషా, ముఫీ ఖలీల్ అహ్మద్, షేక్ ఖాదర్‌బాషా, విశ్రాంత డిప్యూటి తహశీల్దార్ మొగల్ సిరాజ్, సలహదారులు చెవూరు ప్రభయ్య మారుబోయిన నాగరాజు, సయ్యద్ నౌషాద్ అలీ, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, జమాల్‌వలి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వెంకటాచలం 1 కోదండరాముడి సేవలో సోమిరెడ్డి

**వెంకటాచలం బిట్రగుంట మార్చి 8 ప్రభాతవార్త :** మండలం ఇస్కపాళెంలో శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నేత్రపర్వంగా కుంభాభిషేక మహోత్సవం శ్రీ కోదండరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శ్రీ రామచంద్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన సోమిరెడ్డి

## గ్లకోమాను నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు పోయే ప్రమాదం ..కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ జి.ఆర్ నర్మదా దేవి



**రాపూరు, మార్చి 8, ప్రభాతవార్త :** కంటిలో ఏర్పడే గ్లకోమా(నీటికాసుల)ను నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు పోయే ప్రమాదం వుందనిరాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ జి.ఆర్. నర్మదా దేవి తెలిపారు. గ్లకోమా వారోత్సవాలలో బాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రం(ఆసుపత్రి)లో ఆమె రోగులకు గ్లకోమా వ్యాధిపై అవగాహన నిర్వహించారు.గ్లకోమా వ్యాధిని నిశ్శబ్ద శత్రువు అంటారన్నారు.ఎవరికైనాకళ్ళు తరచుగా ఎర్రబడటం, కంటి నోప్పి, తలనోప్పి తరచుగా రావడం, కళ్ళ వెంట నీరు కారడం, తరచుగా కంటి అద్దాలను మార్చాల్సి రావడం వెలుతురు చుట్టూ రంగుల వలయాలు కనిపిస్తుంటే అవి గ్లకోమా లక్షణాలుగా గుర్తుంచుకోని కంటి వైద్యుని సంప్రదించి కంటి పరిక్షలను నిర్వహించుకోవాలని డాక్టర్ నర్మదా దేవి తెలిపారు. ఈ లక్షణలు వున్న వారు రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించి వైద్య సేవలు పోందాలని కోరారు. 40 సంవత్సరాలు పైబడిన వారు కుటుంబంలో ఎవరికైనా గ్లకోమా వున్న వారు, రక్తపోటు, షుగర్ వ్యాధి వున్నవారు, కంటికి గాయమైన వారు, దీర్ఘకాలంగా స్టెరాయిడ్స్ వాడే వారికి ఈ గ్లకోమా వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయని ఆమె చెప్పారు. చూపు కోల్పోయిన తరువాత చికిత్స కంటే ముందుగానే వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స పోందడం ద్వారా కంటి చూపును కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ గ్లకోమా వారోత్సవాలు మార్చి 8వ తేది నుండి మార్చి 14వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది స్టాఫ్ నర్స్‌లు పూర్ణిమ, వనమ్మ, ఇతర సిబ్బంది వున్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ ఈశ్వరమ్మ అమ్మవారి దేవస్థానం

### భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త** మండలం కట్టుబడి పాళెం గ్రామంలో ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి మనుమరాలు అయిన శ్రీఈశ్వరమ్మ తల్లిఅమ్మవారి దేవస్థానం భూమి పూజా కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు .పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మన పిల్లలకు మన ఆచారాలు,విలువలు తెలియజేయాలంటే ప్రతి ఊరిలోను ఒకగుడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేవాలయాల ద్వారానే మన సంస్కృతి భావితరాలకు చేరవే య వచ్చునని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిటిడి దర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆధ్మాతిక విప్లవానికి నాంది పలికామని దేవాలయాల నిర్మాణం మరియు పున రుద్ధరణలతోపాటు భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై టిటిడి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని చెప్పారు. కట్టుబడిపాళెం శ్రీ ఈశ్వరమ్మ అమ్మవారి దేవస్ధాన నిర్మాణంకోసం 15 లక్షలు టిటిడి ఆర్ధిక సహా యం అందించిన టిటిడి బోర్డు,శ్రీవెంకటేశ్వరస్వామి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సి ఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ,టిడిపి జిల్లా ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి , పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, మోర్ల మురళీ,సాగునీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా ,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్లు అందె ప్రత్యూషా,కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సి లర్ శ్రీదేవి ,నాగరాజు, సంగం మండలం వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ తిరువాయిపాటి నందకుమార్, ఎం.రమాదేవి, శ్రీ ఈశ్వరమ్మ ఆలయం ధర్మకర్త తూపిలి వెంకటరత్నం, సభ్యులు సుందూరు వెంకటరమణయ్య, ఆమారి వెంకటేశ్వర్లు, కల్లూరి బాస్కర్, గోళ్ళ అనీల్, ఆమారి వెంకటరమణమ్మ, చుండూరు రఘు, చుండూరు కిషోర్, ఆమారి రాధాకృష్ణా, కల్లూరు శివ, కళ్యాణ్,గుంటక ఉదయ్‌కిరణ్ ,గోండ్ల కొండయ్య, మొలతాటి జనార్ధన్, తుమ్మర వెంకటేశ్వర్లు, అకిల్, అనిల్., తువ్వర మహేంద్ర,మల్లి తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి చైర్‌పర్సన్‌కి వవ్వేరు బ్యాంకు చైర్మన్ కి ఘన సన్మానం



**బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మున్సి ఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీకి వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీకి కట్టుబడిపాళెంలో ఘన సన్మానం చేశారు. కౌన్సిలర్లందరు మహిళా శుభాకాంక్షలు తెలియజేశారు. కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి,అందె ప్రత్యూషా, శ్రీదేవి, మైనార్టీ నాయకురాలు పర్వీనా, మాజీ సర్పంచ్ ఆమారి మంజుల, రమాదేవి, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ తిరువాయిపాటి నందకుమార్ తది తరులు పాల్గొన్నారు

## వేలూరు జయచంద్రనాయుడు దాతృత్వంతో

## కుట్టి శిక్షణ కేంద్రంప్రారంభం





**కావలి, మార్చి 8 ప్రభాతవార్త :** కావలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోహిణి ఆక్వానీడ్స్ అధినేత వేలూరు జయచంద్రనాయుడు, రేఖ దంపతుల దాతృత్వంతో స్థానిక పాత ఊరులోని శ్రీలక్ష్మి ఫిజియోథెరఫి ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని వేలూరు జయ చంద్రనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ సభ్యులు జయచంద్రనాయుడుని ఘనంగా శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి నిమిత్తం ఉచిత కుట్టి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రానిన మహిళలు అధికసంఖ్యల సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటర్లీక్లబ్ అధ్యక్షులు ఏ.రమేష్‌రెడ్డి,సెక్రటరీ జి.రమేష్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరెడ్డి, 3160 కాబోయే జిల్లా గవర్నర్ డాక్టర్ కె.మాదవరెడ్డి, రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘగంగా అపస్మా జనరల్ బాడి సమావేశం



**నెల్లూరు, మార్చి 8, ప్రభాతవార్త-విద్య :** నెల్లూరు జిల్లా అపస్మా ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ జిల్లా జనరల్ బాడీ మీటింగ్ నెల్లూరులోని కెవిఆర్ మినీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్. అధ్యక్షతజరిగింది. జిల్లాలోని 127. మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి,. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి స్టేట్ అడ్వైజర్ వెంకట్రామయ్య,. స్టేట్ జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ జిల్లా సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి ట్రెజరర్ కృష్ణారావు జిల్లా గౌరవాధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్ని నియోజకవర్గాల అధ్యక్షులు,. సిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 15 వేల ప్రైవేటు పాఠశాలల్లో 57 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని,. వారికి ప్రభుత్వం ఖర్చు పెట్టే దాంట్లో సగానికి ఫీజులు వసూలు చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రైవేటు పాఠశాల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించి నిరుద్యోగులైన కరస్పాండెంట్లను ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలను పరిశ్రమ లాగా గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాల సమస్యలపై రాష్ట్ర జిల్లా నాయకులు తెగిన పరిష్కారాలు చూపారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఎక్కువ సంఖ్యలో పాల్గొన్న మహిళా కరస్పాండెంట్లను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మనోహర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ రామి రెడ్డి పాల్గొన్నారు.

## నారి సమ్మాన్ అవార్డ్స్ ప్రధానోత్సవం



**నెల్లూరు, మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నెల్లూరులోని టౌన్ హాలు రీడింగ్ రూమ్‌లో నారీ సామ్మాన్ అవార్డ్స్ 2026 ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ జీవన యోగశాల ఆరోగ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన వైద్యశాలసూపరిండెంట్ కే.మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మహిళా మణులకు అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు . ఆమె మాట్లాడుతూ , మహిళలు దేశ ప్రగతిలో భాగస్వాములుగా పలురంగాలలో రాణిస్తూ చేస్తున్న సేవలు అమోఘమని మహిళా సమ్మాన్ అవార్డులను స్వీకరించిన మహిళలను ఉద్దేశించి కొని యాడారు . సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ,పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళల తీరు సంతోషదాయకమన్నారు .

# సర్వ అలంకార శోభిత ప్రధాయిని... భక్తులు కోరిన కోర్కెలు ప్రసాదించే తల్లి... శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు

### ఈ నెల 10 నుంచి వైభవంగా తూర్పు కనుపూరులో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ జాతర మహోత్సవాలు







**చిల్లకూరు, మార్చి 8, ప్రభాతవార్త** తూర్పు కనుపూరు గ్రామం గూడూరుకు తూర్పు దిశగా 30 కిలో మీటర్ల దూరంలో ఉన్నది... తూర్పు కనుపూరు గ్రామంలో సుమారు 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాముఖ్యత సంతరించుకొని ఉన్నది...

#### స్థలపురాణం, క్షేత్ర మహత్యం..

బ్రిటిష్ వారు రాజ్యము ఏలుతున్న కాలంలో కాకినాడ నుండి కనుపూరు మీదుగా చెన్నపట్నం వరకు బంకింగ్ హోం కెనాల్ అనే ఉప్పు కాలువ మీదుగా పడవల ద్వారా సరుకులు రవాణా జరిగేది ఈ క్రమంలో బేరిశెట్టి కులస్థులు పడవల ద్వారా ముత్యాలు, ఇతర నిత్యావసర సరుకులు ఎగుమతి చేసి చెన్నపట్నం (చెన్నై)లో సంపన్న వ్యాపారస్థులుగా స్థిరపడ్డారు. వారు ఒక నాడు సరుకులు నింపిన పడవలలో చెన్నపట్నానికి ఈ కాలువ ద్వారా ప్రయాణం చేస్తుండగా కనుపూరు గ్రామ సమీపంలో పడవ ముందుకు సాగలేదు. పడవ నడిపేవాళ్ళు పడవ క్రింద పెద్ద ముత్స్యములు (చేపలు) అడ్డుపడ్డాయని అనుకొని వాటి ఆహారం కోసం ధాన్యము నీళ్ళల్లో చల్లారు. అప్పటికి పడవ ముందుకు సాగలుదు. అప్పుడు పడవలోని ఒక వ్యక్తం నీటిలో దిగి చూడగా ఆ పడవకు అడుగున వివిధ రంధ్రములలో ఒక పెద్ద చెక్కపీట అడ్డుపడి దాని వల్ల పడవ ముందుకు సాగలేదని చెప్పాడు. ఆ చెక్క పీటను పడవలోని ప్రయాణికులు తీసుకొని వెళ్ళినట్లు తదుపరి కొన్ని రోజులకు ఒక వ్యక్తికి అమ్మవారు ఒంట్లోకి వచ్చి నేను ముత్యాలమ్మను, కనుపూరు గ్రామం నందు వెలసియున్నాను. నన్ను మీరు పూజించండి. అన్ని శుభాలు జరుగుతాయని తెలుపగా తదుపరి వాళ్ళు కనుపూరు ప్రాంతంలో శ్రీ ముత్యాలమ్మ పుట్టుశిల కనిపించినట్లు అప్పటి నుండి ఈ గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించే వారు. సకల పూజా కార్యక్రమాలు నిర్వహించేవారు. కొంతకాలం అనంతరం అమ్మవారి రూపము ఎలా ఉంటుందని సందేహంతో భక్తులు అమ్మవారిని మ్రొక్కగా అమ్మవారు ఒకరి ఒంట్లోకి వచ్చి నా రూపం కావాలంటే మీకు కాలువ నందు దొరికిన రంధ్రాల పేటలో నా రూపం ఉందని చెప్పింది. అప్పుడు వాళ్ళు ఆ పేటలో ఉన్న రంధ్రాలకు పుష్పములు పెట్టగా అమ్మవారు సర్వ అలంకార శోభితంగా భక్తాభీష్ట ప్రదాయినిగా ప్రభాసిల్లుతూ దక్షిణ భాగమున ధమరుకం, ఖడ్గములతో వామ భాగమున త్రిశులము, కుంకుమ భరణిలతో చతుర్భజాలతో పద్మాసన స్థితిగా అమ్మవారు వారికి ఆ పేట నందు దర్శనం ఇచ్చింది. తర్వాత భక్తులు అమ్మవారికి ప్రతిబింభంను అత్తికొయ్యతో చెక్కించి కనుపూరు గ్రామం నందు పుట్టుశిల ప్రక్కన ప్రతిష్టించారు. అయితే ఈ అమ్మవారిని ఉగ్రరూపంతో ప్రతిష్టించారని, అందువలన ఈ గ్రామంలో రకరకాల భయంకరమైన అశుభములు జరిగేవని, అదే సమయంలో చికెన్ పాక్స్, తట్టు, కలరా, క్షయ వంటి అంటు వ్యాధులు అధికమైనవి. ఈ బాధలను ప్రజలు భరించలేక చాలా కుటుంబాలు వలస పోయారు. మిగిలిన ప్రజలు భయభ్రాంతు లతో వుండగా అమ్మవారు ఉగ్రరూపం దాల్చినట్లుగా భావించి ఆ విగ్రహాన్ని తొలగించి తదుపరి చెన్నంపట్నం నుండి జీనిగల వారిని పిలిపించి అమ్మవారి విగ్రహాన్ని భచ్చన పోయించి శాంతమూర్తిగా, చిరునవ్వు వుండేటట్లుగా జేగురు వర్ణము ముఖారవిందములతో విస్పారిత నేత్రాలతో శ్రీ అమ్మవారిని పాదపీట సమక్షంలో దుష్టత్వానికి, అనారోగ్య అరాచక, కష్టనష్టాలను కలిగించే రాక్షసుడిని తన పాదముతో త్రొక్కినట్లుగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని ప్రతిష్టించారు. అప్పటి నుండి శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు రత్నక చితాభరణాలతో రజమయ మకర తోరణాయుక్త నానావిధ అలంకారాలతో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఎంతో శక్తిగా కోరిన వారి కోరికలు తీరుస్తూ అందరికి దర్శనము ఇస్తున్నది. 2010 సంవత్సరంలో శ్రీ అమ్మవారి ఆలయం నందు అనివేటి మండపం, ప్రాకారమండపం, తూర్పు రాజగోపురం నిర్మించి మహా కుంభాభిషేకం జరిపించారు. అప్పటి నుండి శ్రీఅమ్మవారి ఆలయం అంచెలంచెలుగా అభివృద్ధి కావటం జరుగుతున్నది.

#### జాతర ప్రాశశ్యము..

శ్రీ అమ్మవారికి ప్రతి సంవత్సరం జాతర ఉగాది ముందు వచ్చు మంగళవారం ప్రారంభమై శుక్ర వారం వరకు అత్యంత వైభవంగా జరుగును. ఈ సంవత్సరం జాతర ముందు మంగళవారం అమావాస్య కారణంగా ఒక వారం ముందు 10.03. 2026 నుంచి 13.03.2026 వరకు అత్యంత వైభవంగా జరుగును. ఈ జాతరలో సుమారు ఏడు లక్షల పైన భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది. ఈ దేవస్థానం నందు శ్రీ పోలేరమ్మ వారికి శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు జాతర జరిపించుట సాక్షాత్తు ఆదిపరాశక్తి అయిన ముత్యాలమ్మ ఆదేశంగా భక్తులు అంచెలంచల విశ్వాసం.

#### శ్రీ ముత్యాలమ్మ చరిత్ర

నెల్లూరు జిల్లా, చిల్లకూరు మండలం, తూర్పు కనుపూరు గ్రామంలోని గ్రామ దేవతగా శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారుగా వెలసియున్నారు. ఊరు, ఊరున పూజలు అందుకుంటూ శారీరక, మానసిక, ఆధ్యాత్మికంగా శక్తి స్వరూపినిగా విరజిల్లుతూ సంతానం, విద్యా, ఆరోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, అనేకకష్టాలను తీర్చే అమ్మలుగన్నా అమ్మగా కల్పవల్లిగా వెలసి, భక్తులకు కొంగు బంగారంగా కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ఖడ్గ, త్రిశూల, ధమరుకం, కుంకుమ భరణితో చతుర్ హస్తములతో జోతిర్లింగము వంటి ప్రకాశకముతో వెలిగే ముఖముతో దుష్ట సంహారాన్ని, ఆరాచకాన్ని తన పాదము వద్ద, తన ఆధీనములో పెట్టుకొని భక్తులకు కోరిన కోర్కెలు ప్రసాదించే తల్లిగా, వెలసియున్న అమ్మే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారు. అమ్మవారిని మనసార కొలిచిన కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులకు ప్రగాఢ నమ్మకం, కోరిన కోర్కెలు తీరినాయని, మంగళ, శుక్ర, ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళు పెట్టుకొని మ్రొక్కులు తీర్చుకొంటారు. ఈ విధంగా శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతుంది. 1991 సంవత్సరంలో దేవదాయ ధర్మదాయ శాఖలో చేర్చబడినది. 1999 సంవత్సరంలో జీర్ణోద్ధారణ, మహాకుంభాభిషేకం జరిగినవి. తరువాత 5 అంతస్తుల పంచకలితాలతో తూర్పు రాజగోపురం, ప్రకార మండపం అనివేటి మండపం అంతరాలయం, నిర్మాణం జరిగి 04.07.2010లో ఆదివారం రోజున కలిశ ప్రతిష్ఠా, మహాకుంభాభిషేకం జరుపబడింది. శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రతి సంవత్సరం తిథి, నక్షత్రంతో సంబంధం లేకుండా ఉగాది ముందు వచ్చు మంగళవారం రోజు నుండి శుక్రవారం వరకు అనగా నాలుగ రోజులు జాతర నిర్వహిస్తారు.

#### జాతర ప్రాముఖ్యత..

పూర్వము ప్రజలు అంటు వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతుండేవారు. అనారోగ్యంతో వేరే ప్రాంతాలకు వలస వెళ్ళుతుండేవారు. అప్పుడు అమ్మవారు వారికి కనిపించి నేను శ్రీ ముత్యాలమ్మగా వెలసియున్నానని ఎవరైతే వెయ్యికళ్ళు కుండలతో వేప మండలను ఎత్తుకొని ప్రదక్షిణము చేసి పొంగలి పెడుదురో వాళ్ళు ఆయురారోగ్య ఐశ్వరాభివృద్ధితో సుఖసంతోషాలతో ఉందురు అని చెప్పగా అమ్మవారు చెప్పిన విధముగా ప్రజలందరూ చేసినందున అంటువ్యాధులిన్న నయమవుతాయని ప్రజల విశ్వాసం.

#### శ్రీ ముత్యాలమ్మ - శ్రీ పోలేరమ్మ అక్క చెల్లెలుగా కనుపూరు నందు వెలసియున్నారు..

గురునాథ స్వామి వద్ద పోలేరమ్మ ఉంటుంది. ఆమెకు ప్రతి రోజు ఒక పూటకు ఒక దున్నపోతు, పుట్టెడు అన్నం కావలెను. ఆ విధంగా గురునాథ స్వామి తల్లి వండి పోలేరమ్మకు పెడుతుంది. ఒక రోజు ఆమె తినె విధానంను చూసి గురునాథ స్వామి పోలేరమ్మను మందలిస్తాడు. ఆమెకు కోపం వచ్చి అలిగి ఊరిచివరకు వెళుతుంది. శ్రీ పోలేరమ్మ అలిగిపోయిందని శ్రీ పోలేరమ్మ అక్కగారైన శ్రీ ముత్యాలమ్మ పోలేరమ్మను వెతుకుతుపోతుంది. ఊరు చివర పోలేరమ్మ కనిపిస్తుంది. పోలేరమ్మ అలిగి కూర్చున్న స్థానమే అలకలదిబ్బగా ప్రసిద్ధి చెంది. (ఈ జాతరలో పోలేరమ్మ స్థానంలో గణాచారిని అలకలదిబ్బ వద్ద కూర్చుండబెడతారు.) అక్కడ నుంచి చెల్లెలైన పోలేరమ్మను ఇంటికి రమ్మని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు ఆహ్వానం చేస్తారు. దానికి పోలేరమ్మ నాకు జాతర చేస్తేనే వస్తాను అని చెప్పిందిన, దానికి ముత్యాలమ్మ నేను గురునాథ స్వామితో మాట్లాడుతానని, చెప్పి గురునాథ స్వామి వద్దకు వచ్చి శ్రీ పోలేరమ్మ కోరికను చెబుతుందని, దానికి గురునాథ స్వామి శ్రీ పోలేరమ్మపై ఉన్న ప్రేమతో అంగీకరించాడని అప్పుడు శ్రీ పోలేరమ్మ ఇప్పుడే జాతర చేయండని రేపు ఆదివారం ఘటముతో ఊరేగింపు తదుపరి నా జాతర కార్యక్రమను మంగళవారం నుండి శుక్రవారం వరకు అనగా 4 రోజులుగా చేయ్యండని అని నిర్ణయించినట్లు ఆ మంగళవారమే ఉగాది ముందు వచ్చు మంగళవారం అయినందున అది మొదలు పూర్వం నుండి ఇదే విధంగా ఉగాది ముందు వచ్చు మంగళవారం జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

#### ఈ నెల 10న మంగళవారం మొదటి ఊరేగింపు (మొదటి రోజు)

మొదట జాతర కార్యక్రమాన్ని చాటింపు (దండోర)తో మొదలవుతుంది. జాతర ముందు వచ్చు మంగళవారం రోజున చాటింపు వేస్తారు. తరువాత ఆదివారం రోజున పోలేరమ్మ ఘటం (కుండ)ను తాటేకుల గుడిసెలో అలంకరించి అఖండంను వెలిగించి పూర్వం మొదటగా అక్కమ్మ గారు ఇల్లు తదుపరి 5 గ్రామాలు తిరుగుతుంది. ప్రతి ఇంటి నందు నడిఇంటిలో (ఇంటి మధ్యలో) వడ్లుపోసి దాని మీద ఘటమును ఉంచి వేపాకు, పూలు పెట్టి కడ్డీలు వెలిగించి, టెంకాయలు కొట్టి, కర్పూరం వెలిగించి తదుపరి సద్దిని ఘటములో పోసి ప్రదక్షణ చేస్తారు. ఈ విధంగా 5 గ్రామాలు తిరిగి, చివరగా కనుపూరు గ్రామంలో మంగళవారం రాత్రికి చేరుతుంది. తదుపరి ఇదే రోజు రాత్రికి గణాచారికి (దేవుని అలంకరణ చేసిన మనిషి) పోలేరమ్మ అలంకరణ చేసి (పసుపు, కుంకుమ, చీరలతో అలంకరణ) మడి బిక్షానికి 9 ఇళ్ళకు పోయి భిక్షాటన చేసి భిక్షము తీసుకువచ్చును. తరువాత మంగళ మేళాలతో గురునాథ స్వామి అమ్మవారికి నగలు, బిక్షాటన చేసిన నైవేధ్యాన్ని తీసుకొని వెళ్ళి పోలేరమ్మను నగలతో అలంకరించి నైవేద్యము సమర్పిస్తాడు. కుమ్మరి వాళ్ళు చేసిన శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహానికి గణాచారి నగలు అలంకరించటం జరుగుతుంది. ఈ నగలను కొమరివారిపాలెం కాపురస్తులైన సింహాద్రి కుటుంబం నుండి అనాధిగా శ్రీ పోలేరమ్మ తల్లి నగలు తీసుకురాబడుతున్నాయని ఆ నగలే శ్రీ పోలేరమ్మకు అలంకరించబడుచున్నవి. అక్కడ నుండి శ్రీ పోలేరమ్మ నిలుపు స్థలములో అమ్మవారిని ఉంచి, గ్రామస్థులు అందరూ పొంగళ్ళు, పిండి దీపాలు పెట్టి అమ్మవారిని మ్రొక్కుతారు. తదుపరి నడకోకల మీద పోలేరమ్మను తీసుకొని ముత్యాలమ్మ గుడి వద్దకు వస్తారు. అక్కడ పోలేరమ్మ నన్ను మా అక్కగారైన ముత్యాలమ్మకు కనబడకుండా తీసుకొనివెళ్ళండి లేదంటే నా యొక్క అలంకరణకు ఓర్వలేక నా శక్తిని తీసుకొంటుందని చెప్పిందని అందువల్ల శ్రీ ముత్యాలమ్మ వారి వైపు తిప్పకుండా నేరుగా శ్రీ పోలేరమ్మ స్థావరమైన గంగమిట్టలోని తాటేకు గుడిసెలో పోలేరమ్మను నిలుపుతారు.

#### - ఈ నెల 11న బుధవారం రెండవ ఊరేగింపు (2వ రోజు)

రెండవ రోజు అనగా (బుధవారం రోజు( మధ్యాహ్నం శ్రీ గురునాథ స్వామి వారు, శ్రీ అంకమ్మ తల్లితో కలిసి పులగ రేవులో స్నానానికి తీసుకొని పోతారు.

#### - ఈ నెల 11న బుధవారం మూడవ ఊరేగింపు (2వ రోజు)

పులగరేవులో శ్రీ గురునాథ స్వామి వారిని, శ్రీ అంకమ్మలును అలంకరించి గొల్లల వేడుకలు తప్పెట్లు, తాళాలతో సాయంత్రం 4 గంటల నుండి గ్రామోత్సవం చేసి శ్రీ పోలేరమ్మ తల్లి గుడి పక్కన చలువ పందిళ్ళ వద్ద దింపుతారు. అక్కడ పంబల వాళ్ళు, శ్రీ అంకమ్మ తల్లి కథ చెబుతారు.

#### - ఈ నెల 11న బుధవారం నాల్గొవ ఊరేగింపు (2వ రోజు)

కథ అయిన తదుపరి రాత్రి శ్రీ గురునాథ స్వామి వారిని,శ్రీ అంకమ్మ తల్లిని ఊరేగింపు నిర్వహిస్తారు.

#### - ఈ నెల 12న గురువారం ఐదవ ఊరేగింపు (3వ రోజు)

గురువారం రోజున శ్రీ గురునాథ స్వామి వారిని, శ్రీ అంకమ్మ తల్లిని పులగరేవుకు తీసుకొని పోయి అలంకరించి సాయంత్రం గ్రామ పోతును, శ్రీ గురునాథ స్వామి అంకమ్మ తల్లిని గ్రామోత్సవంతో ఊరేగింపుతో పోలేరమ్మ వద్దకు తీసుకొని వస్తారు.

## ముత్యాలమ్మ జాతరకి విస్తృత ఏర్పాట్లు



**చిల్లకూరు, మార్చి 8, ప్రభాతవార్త** ఈ నెల 10వ తేది నుండి 13వ తేదీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరుగనున్నదని, దీనిలో భాగంగా ఆదివారం అధికారులు, చైర్మన్, కమిటీ స భ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మ వారి జాతర ఎంతో ప్రాముఖ్యమైందని, ఆంధ్ర తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికా రులు ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్తున్నారని వారు తెలిపారు. అదే విధంగా ఇటీవల తిరుపతిలో బిట్రగుంటలోని తెప్పో త్సవం లో జరిగిన తొక్కసులాటకి సంబంధించి పరి స్థితులు దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా పునరావృతం కాకూడదన్న ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త తానంకి నానాజీల ఆదే శాలతో జరుగు ముత్యాలమ్మ అమ్మ వారి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని అధికారులకు సూచించారు. అదే విధంగా జాతర జరుగుమూడు రోజులు పరిసర ప్రాంతాల్లో మద్యం, గుండాట, డైమండ్ డబ్బా, పేకాట ఎట్టి పరిస్థితుల్లో ఈ పరిసరాల్లో ఉండకూడదని అధికారులకు గట్టిగా హెచ్చరించారు.ముత్యా లమ్మ అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగ కూడా తొందరలో ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. జాతరకి సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు, కమిటీ సభ్యులు తెలిపారు. నిరంతరాయం విద్యుత్తు, త్రాగునీరు పారిశుధ్యంతో పాటు గట్టి 1200 వందల మంది పోలీస్ బం దోబస్తు నడుమ జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు తెలిపారు. భక్తులు అధికా రులుకి కమిటీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నవీన్ కుమార్, ఆలయ చైర్మన్ ఎస్ఐ సురేష్ బాబు, ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి, కమిటీ సభ్యులు అన్నం మునిశేఖర్ సుబ్రహ్మణ్యం, ఓబ్బా యి ఉమామహేశ్వరి, శ్రీలక్ష్మి, మేకల కమల, సా రంగం రమేషు, నాయకులు ఓబ్బాయి శివకుమార్, మేకల కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిపథంలో జరుగుమల్లి

### ఐదేళ్ల పంచాయతీ పాలన భేష్








**కోట, మార్చి 8 ప్రభాతవార్త** కోట మండలం జరుగుమల్లి గ్రామంలో ఐదేళ్ల పంచాయతీ పాలనలో అన్ని రంగాల్లో ప్రగతి సాధించింది. గత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా రామిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గ్రామస్థులు పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని అన్ని పనులను ఉచ్చూరు రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పూర్తయ్యాయి. రవీంద్రనాథ్‌రెడ్డి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారం అందించడంతో పంచాయతీకి కావలసిన మౌలిక వసతులను సకాలంలో పూర్తి చేసి గ్రామస్థుల నుంచి అభినందనలు అందుకున్నారు. పంచాయతీ పరిధిలో 30 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్లు వేయించారు.అలాగే వీధుల్లో డ్రైనేజి నిర్మాణం పూర్తి చేశారు. చల్లకాలువ వరద ప్రవాహంతో దళితవాడ ప్రజలు ఇబ్బందులు పడేవారు. రవీంద్రనాథ్ రెడ్డి చొరవ తీసుకుని ఆ వరద ప్రవాహాన్ని దళితవాడలోకి రాకుండా షటర్లు ఏర్పాటు చేశారు. మూడు దశాబ్ధాలుగా ఈ సమస్యను దళితవాడ వాసులు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యను కూడా రవీంద్రనాథ్‌రెడ్డి పరిష్కరించారు. బెంగళూరులో ఉంటున్న యువ పారిశ్రామికవేత్తలు గిరిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డిల దాతృత్వంతో గిరిజనులకు అర ఎకరా కొనుగోలు చేసి సిమెంటు రోడ్లు వేయించారు. గిరిజన ప్రజల హృదయాల్లో గిరిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు ప్రత్యేక స్థానం సంపాదిం చారు. ప్రతి ఇంటికి పంచాయతీ నీటిని అందిస్తున్నారు. గిరిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు జరుగుమల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నారు. తనకు అన్ని విధాలుగా సహకరిస్తున్న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్‌కు నెల్లూరుపల్లికొత్తపాలెం సొసైటీ చైర్మన్ ఉచ్చూరు రవీంద్రనాథ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు దృఢంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది

### టిడిపి నాయకుడు మధుయాదవ్



**కోట,మార్చి 8 ప్రభాతవార్త** మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీవస్తున్నారని తెదేపా సినీయర్ నాయకుడు, వెంకన్నపాళెం గ్రామ సర్పంచ్ కొకర్ల ముధుయాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినె తసవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు గౌరవం, ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ది సాధిస్తుందని అన్నారు.మహిళలు దృఢంగా ఉంటేనే కుటుంభం,సమాజం బలంగా ఉంటుందని పేర్కొన్నారు.మహిళలు సామాజిక, ఆర్ధిక,రాజకీయ రంగాల్లో ముందుకు రావడమే సమాజ పురోగతికి పునాది అని అన్నారు.మహిళలు జీవితంలో ఆర్ధిక స్వేచ్ఛ, ఆరోగ్యం, ఆనందం అనే మూడు అంశాలు ఎంతో ముఖ్యమైనవన్నారు. మహిళల ఆర్ధిక స్వావలంబన కోసం కేంద్ర, రా ష్ట్రప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. దేశ నిర్మా ణానికి ప్రతి రంగంలో మహిళలు తమప్రతిభను చూపుతున్నారని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళ చదువు ను ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. వివాహం తర్వాత కూడా పిల్లలను చూసుకుంటూ చదువు కొనసాగిస్తూ పరీక్షలకు హజరువుతున్న మహిళల పట్టుదల అభినందనీయం అన్నారు.